నమస్తే తెలంగాణ
CLASSIFIED

**కావలెను**

jobs Apply Now!

★**రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల** సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

**CHANGE OF NAME**

★**I Asif Mohammad** S/o Masudali, R/o: H.No. 5-1-164, Krishna Nagar, NTPC, Ramagundam mandal, Peddapalli dist. TS, have changed my name as **Asif Mohammed** for all purpose.
NTK-316710

**CHANGE OF NAME**

★**I, GOPU TIRUPTHI REDDY, S/o. Gopu** Reddy, R/o. 3-44, Alugunur, Thimmapur, Karimnagar, TS. Changed My Name as GOPU THIRUPATHI REDDY, S/o. Gopu Reddy.
NT-318136

★**I, GOLLAPELLI MADHURIKA, R/o. 2-72/4,** Arpapalle, Sarangapur, Jagityal, TS, have Changed My Name as GOLLAPELLY MADHURIKA, D/o. Gollapelly Ramulu, Gollapelly Manga.
NT-318136

**DATE OF BIRTH CHANGE**

★**Kadire** Hanmandlu S/o Rajireddy Date of Birth 1-1-1963, H.No. 1-38, Pallimaktha, Konaraopeta mandal, Rajanna Siricilla. TS wrong entry of Date of Birth 29-11-1964 in Passport E7166072.
NTK-316577

**మెమో పోయింది**

★**భూక్య దేవేందర్** S/o హేమాజీ H.No. 5-52 గ్రా|| గర్జనపల్లి, మం|| వీర్నపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా నా SSC memo H.T.No. 1033136372 గలది. వీర్నపల్లి నుండి గర్జనపల్లికి ప్రయాణం చేస్తుండగా పోయింది. దొరికిన వారు సంప్ర|| 7893156722.
NTK-316575

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే

- ప్రజా ఆశీర్వాదయాత్ర ముగింపు సభలో జడ్పీ చైర్మన్, మంథని బీఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్
- ముగిసిన 311 కిలోమీటర్ల యాత్ర

మంథని, అక్టోబర్ 5: 'ఎవరెన్ని చెప్పినా వచ్చేది బీఆర్‌ఎస్ సర్కారే. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం కావడం ఖాయం. వచ్చే ఎన్నికల్లో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంథని నియోజకవర్గంలో గుడిసెలు లేకుండా చేస్తా. సీఎం కేసీఆర్ సహకారంతో ఇండ్లులేని వారందరికీ గృహలక్ష్మి పథకం కింద నిర్మిస్తా' అని మంథని నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పేర్కొన్నారు. గత నెల 25న ఆయన ముత్తారం మండల కేంద్రంలో ప్రారంభించిన ప్రజా ఆశీర్వాద యాత్ర, 11 రోజులపాటు పాదయాత్ర చేశారు. మొత్తం తొమ్మిది మండలాల్లో 311 కిలోమీటర్లు నడిచి, గురువారం రాత్రి మంథనిలో మంథని పట్టణంలోని కళాశాల మైదానంలో ముగింపు సభ నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణితో కలిసి ఆయన పాల్గొని, మాట్లాడారు. రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి కూడా బీఆర్‌ఎస్ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నదని, దానికి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే నిదర్శమన్నారు. మంథని నుంచి మనమే అసెంబ్లీలో అడుగుపెట్టేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. మంథని నియోజకవర్గాన్ని ఒకే కుటుంబం 40 ఏండ్లు పాలించి ఏం చేయలేదని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరకుండా దిగమింగారని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో మంథని నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో చేసిన అవినీతి దేశంలోనే పెద్ద స్కాంగా నిలించిందన్నారు. ఇనాటి వరకు పేద ప్రజలు గుడిసెల్లోనే నివసిస్తున్నారన్నారు. అయితే తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించానన్నారు. ఈ తొమ్మిదేండ్లలో ఎమ్మెల్యేగా, జడ్పీ చైర్మన్‌గా పేదల అభ్యున్నతి కోసం పాటుపడుతున్నానని, పుట్ట



ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

లింగమ్మ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. అయితే రాజకీయంగా తనను అణగదొక్కడానికి ప్రస్తుత ఎమ్మెల్యే ఎన్నో కుట్రలు చేస్తున్నారని, తనపై అసత్య ప్రచారం చేయించేందుకు రూ.2కోట్లతో సోషల్ మీడియా టీంను ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఇలా సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసున్నవారికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. 'వచ్చే రెండు నెలలు నా కోసం కార్యకర్తలు పనిచేస్తే, నేను మీ కోసం, ప్రజల కోసం ఐదేండ్లు పని చేస్తానని స్పష్టం చేశారు. ఇక్కడ మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్టశైలజ, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, పీఏసీఎస్, ఏఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు.

### మట్టి బిడ్డను భారీ మెజార్టీతో గెలిపించాలి



వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంతం బిడ్డ పుట్ట మధును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి. ఇక్కడి ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడిని గెలిపిస్తేనే మీ సమస్యలు పరిష్కారమవుతయి. ఇప్పుడున్న ఎమ్మెల్యే గతంలో మంత్రిగా, విప్‌గా ఉండి కూడా ఏమైనా చేసిండా..?. పదవి అనుభవిస్తూ, ప్రజల కష్టాలను గాలికి వదిలేసిండు. కానీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చాక తొలిసారి ఎమ్మెల్యే అయిన మధు, మీ కష్టసుఖాల్లో పాలుపంచుకున్నడు. అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ అందించిండు. ఇలాంటి నాయకుడిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే మన తలరాతలు మారుతయి. గ్యారెంటీల పేరిట కాంగ్రెస్ మోసం చేస్తోంది. కర్ణాటకలో అవే హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత మొండిచేయి చూపింది. అధికారం కోసం ఎన్ని అబద్ధాలైనా ఆడే కాంగ్రెస్‌ను ఎవరూ నమ్మద్దు.

**- బోర్లకుంట వెంకటేశ్, పెద్దపల్లి ఎంపీ**

### ఏసీల్లో ఉండేటోళ్లా.. కష్టాలు తీర్చేటోళ్లా..



మన ఓటుతో గెలిచి నిత్యం హైదరాబాద్‌లోని ఏసీల్లో ఉండే నాయకుడు కావాలా..? లేక మన కష్టసుఖాల్లో నిత్యం అండగా ఉండే మధు అన్న కావాలో.. మంథని ప్రాంత ప్రజలు తేల్చుకోవాలి. 40 ఏండ్లు ఈ ప్రాంతాన్ని పాలించి, మంథని అంటేనే వెనుకబడ్డ ప్రాంతంగా ముద్రపడేసిన నాయకుడు కావాలో..? తొమ్మిదేండ్లలోనే అభివృద్ధి పథంలో నడిపించిన నేత కావాలో.. నిర్ణయం తీసుకోవాలి. వచ్చే ఎన్నికల్లో మంథని నుంచి పుట్ట మధన్న అసెంబ్లీలో అడుగు పెడితే ఇక్కడ అభివృద్ధి పరుగులు పెడుతుంది. పెండింగ్ పనులన్నీ పూర్తవుతాయి. కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి.

**- జక్కు శ్రీ హర్షిణి, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్**



ముగింపు సభలో పాల్గొన్న జనం

# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

- కాంగ్రెస్, బీజేపీని గెలిపిస్తే అంధకారమే
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్
- పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు భూమిపూజ

కార్పొరేషన్, అక్టోబర్ 5: 'కరీంనగర్ గడ్డపై ఒకసారి గెలిచిన వారు మళ్లీ గెలిచిన చరిత్ర లేదు..అలాంటిది ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని కట్టబెట్టారు.. మళ్లీ తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా' అంటూ రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నగరంలోని పలు డివిజన్లలో పర్యటించారు. రూ.133 కోట్ల సీఎం ఆష్యూరెన్స్ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మొదట మేయర్ సునీల్‌రావుతో కలిసి 39వ డివిజన్ విద్యానగర్‌లో రూ.4 కోట్లతో సీసీ రోడ్డు, ఎస్‌డబ్ల్యూజీ పైప్‌లైన్, డ్రైనేజీ, కల్వర్టు పనులను కార్పొరేటర్ కొండపల్లి సరితా సతీశ్‌తో కలిసి భూమిపూజ చేశారు. డివిజన్‌లో కాలినడకన పర్యటించారు. వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేశారు. అక్కడి నుంచి 38వ డివిజన్‌కు చేరుకోగా మంత్రికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. సంతోష్‌నగర్‌లో అభివృద్ధి పనుకు కార్పొరేటర్ కచ్చు రవితో కలిసి ప్రారంభించారు. 43వ డివిజన్ సవరన్ స్ట్రీట్‌లో



మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

కార్పొరేటర్ సరిళ్ల ప్రసాద్‌తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగరంలోని డివిజన్లన్నింటినీ సమానంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వేలాదికోట్లు వెచ్చించి నగర రూపురేఖలు మార్చామన్నారు. చాలా రోజుల తర్వాత కరీంనగర్ వచ్చిన వారు ఇక్కడి అభివృద్ధిని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో తనని మరోసారి ఆశీర్వదిస్తే నగరాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. 2009లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత నాటి సీఎం కిరణ్‌కుమార్ రెడ్డి వద్దకు వెళ్లి నిధుల కోసం అడిగితే వెకిలిగా నవ్వారే తప్పా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కానీ స్వయం పాలనలో కరీంనగర్ అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ వేలకోట్ల నిధులను విడుదల చేశారన్నారు. ఇప్పుడు ఢిల్లీ పాలకుల చేతుల్లోకి తెలంగాణ వెళ్తే మళ్లీ రాష్ట్రం గుడ్డిదీపంగా మారుతుందన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకోవల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఒకవేళ తప్పు జరిగితే తెలంగాణ 50 ఏండ్లు వెనక్కి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## చీటింగ్ కేసులో ఒకరికి రెండేళ్ల జైలు

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 5 : సింగరేణి ఉద్యోగం ఇప్పిస్తానని రూ.9 లక్షలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా డబ్బులు అడిగితే చంపుతానని బెదిరించిన కేసులో నిందితుడికి రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ గోదావరిఖని రెండో ఆదనపు మున్సిఫ్ మెజిస్ట్రేట్, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్ దుర్వ గురువారం తీర్పునిచ్చారు. వివరాలు ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం.. యైటింక్లయిన్‌కాలనీకి చెందిన తుమ్మల నారాయణరెడ్డి తన కొడుకైన విష్ణు చక్రధర్‌రెడ్డి బీటెక్ మధ్యలో మానేసి ఉద్యోగం కోసం ప్రయత్నిస్తుండగా అదే కాలనీకి చెందిన ఓసీపీ-1లో ఎలక్ట్రికల్‌గా పనిచేసే సురేందర్ సింగరేణిలో ఉద్యోగం ఇప్పిస్తానని 2015 నవంబర్ 18న నారాయణరెడ్డి నుంచి రూ.9 లక్షలు తీసుకున్నాడు. కొన్నాళ్లు గడిచినా ఉద్యోగం పెట్టించలేదు. డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగితే చంపుతానని నారాయణరెడ్డిని బెదిరించాడు. దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు అప్పటి రెండో టౌన్ సీఐ దేవారెడ్డి కేసు నమోదు చేసి, గోదావరిఖనిలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రస్తుత రెండో టౌన్ సీఐ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కోర్టు హెడ్‌కానిస్టేబుల్ ఎలిగేటి మల్లేశం 13 మంది సాక్షులను కోర్టులో ప్రవేశ పట్టారు. నేరం రుజువు కావడంతో జడ్జి నిందితుడికి రెండేళ్ల సాధారణ జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు.